వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 05 | సంచిక : 004
పేజీలు : 08 | వెల: రూ.5/-

గురువారం
డిసెంబర్ 04, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





8లో..

## మౌలిక వసతులకు నిధులు కేటాయించాలి

- డాక్టర్ కడియం కావ్య
- పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపీ




వివరాలు2లో..

# ఇండోర్ స్టేడియం ఇక ప్రైవేట్ పరం

- **చేతులెత్తేసిన బల్దియా**
- నిరుపేదలను క్రీడలకు దూరం చేసే కుట్ర
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న క్రీడాకారులు
- మేయర్ పై నిప్పులు చెరుగుతున్న క్రీడాభిమానులు
- స్టేడియం కాపాడాలంటూ ఎమ్మెల్యే నాగరాజుకు వినతి

పేద, మధ్యతరగతి యువతకు క్రీడల్లో మెరుగైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో 15 సంవత్సరాల క్రితం నిర్మించిన జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రలు పన్నారు. ఈ మేరకు ఇటీవల జరిగిన బల్దియా సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయడాన్ని క్రీడాకారులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి రాజీవ్ నగర బాటలో భాగంగా ఆగస్టు 2005లో ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన చేయగా సెప్టెంబర్ 2010లో అప్పటి రాష్ట్ర మంత్రి రాంరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మున్సిపాలిటీ నిధులతో స్టేడియం నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తూ వచ్చారు. అయితే బడాబాబుల కన్ను ఇండోర్ స్టేడియంపై పడడంతో దాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రలు పన్నారు. మరి కొద్ది రోజుల్లో ప్రస్తుత పాలకవర్గ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో హడావిడిగా తీర్మానం చేసి ఆమోదింపజేయడాన్ని నగర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఉత్తుత్తి పనులకు కోట్లు ఖర్చు చేస్తున్న బల్దియా అధికారులు మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక వ్యాయామాన్ని అందిస్తూ క్రీడా కారులను ప్రోత్సహిస్తున్న ఇండోర్ స్టేడియంను ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయించడంపై మండిపడుతున్నారు. మేయర్ ఏకపక్ష నిర్ణయంపై నిప్పులు చెరుగుతున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

## గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

- పోలీసుల అదుపులో ఐదుగురు సభ్యులతోపాటు మరొకరు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ వెంకటేశ్



## కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం

- 9న ఆవిష్కరణ

రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెలలోనే టెండర్లు ఆహ్వానించింది. మాజీ ప్రధానమంత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9న సచివాలయంలో ఏర్పాటు చేసిన విగ్రహం నమూనాలోనే ఈ విగ్రహాలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. 10 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 16 అడుగుల ఎత్తు ఉండనుంది. ఒక్కో దానికి రూ.17.5 లక్షల చొప్పున 33 జిల్లాలకు రూ.5.77 కోట్లు ఖర్చు చేసింది. గత ఐదారు నెలలుగా విగ్రహాల ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తుండగా చివరి దశకు చేరాయి. రాష్ట్ర సంస్కృతిక చిన్నమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గత ఏడాది డిసెంబర్ 9న రాజధాని హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన నేపథ్యంలోనే 33 జిల్లాలలోని కలెక్టర్ ఆవరణలోను ఈ నెల 9న తెలంగాణ తల్లి దినోత్సవ సందర్భంగా ఈ విగ్రహాలను ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

– వరంగల్ వాయిస్, వరంగల్

## స్మార్ట్ సిటీ నిధులు ఏమాయే..?

మంత్రికి కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

శివనగర్ వాటర్ ట్యాంక్ అండర్ డ్రైనేజీ పనుల వద్ద నిరసన



2లో..